www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 73 | ఆదివారం | 25 ఆగస్టు 2024



# హైడ్రా దూకుడు

## హైదరాబాద్‌లో చెరువు శిఖంలో కట్టిన కన్వెన్షన్ కూల్చివేత

### అది పట్టాభూమి : నటుడు నాగార్జున

### కోర్టుకు వెళతామని ప్రకటన.. ఆక్రమదారుడిని కాదని వెల్లడి

**రంగారెడ్డి బ్యూరో, ప్రజానావ :** హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహ రిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో నటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని, చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో శనివారం తెల్లవారు జామున అక్కడకి చేరుకుని ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. అంతకుముందు నోటీసులను గోడకు అంటించి కూల్చివేతలు ప్రారంభించారు. నిర్వాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉ ంటే కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉ ండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు.


మిగతా 7 లో

### ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా

- పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం
- ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటీ సీఎం భట్టి



2 లో..



### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

#### హైకోర్టును ఆశ్రయించిన నటుడు నాగార్జున

టాలీవుడ్ నటుడు నాగార్జుకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

7 లో..

# దేశవ్యాప్తంగా సైబర్ దోపిడీ

- 36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత
- ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్
- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**ఖైరతాబాద్, ప్రజానావ :** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్ పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితు లపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసు లు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12 కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్

మిగతా 2 లో



# మహిళా కమిషన్ ముందు హాజరైన కేటీఆర్

- రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు
- రాఖీలు కట్టి పెద్ద మనసు చాటుకున్న మహిళా కమిషన్ సభ్యులు

3 లో..

# రాత్రికిరాత్రే ధనవంతుడు కావాలన్న కోరిక

- అప్పులు చేసి స్టాక్ మార్కెట్‌లో నష్టపోయిన యువకుడు
- సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య



**మంచిర్యాల, ప్రజానావ :** జీవితంలో ఆర్థికంగా ఉ న్నత స్థితికి ఎదగాలని ఆశించి మోసపోయాడో యు వకుడు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఓ యువకుడి విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. తన కుటుంబాన్ని ఉన్నత స్థితిలో చూడాలనుకు న్న అతని ఆశలు అడియాశలయ్యాయి. చివరి కి.. కన్నవారికి, భార్యాబిడ్డకు దూరమై పుట్టెడు శోకాన్ని మిగిల్చాడు. ఆత్మహత్యకు పాల్పడే ముందు అతను తీసుకున్న సెల్ఫీ వీడియో ప్రస్తుతం సామాజిక మా ధ్యమాల్లో వైరల్ అవుతోంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో తప్పట డుగులు వేసే ఎంతో మందికి ఈ వీడియో ఓ గుణపాఠం.

మిగతా 2 లో



# వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ పాలనలో అద్భుతంగా అభివృద్ధి చేశాం
- ఎమ్మెల్యే హరీశ్ రావు వెల్లడి

2 లో..



# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

- ఇప్పటివరకు 17వేల మంది తీవ్రవాదానికి బలి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

2 లో..

# మెట్రో పెయిడ్ పార్కింగ్‌పై వెనకడుగు

మహాధర్నా పిలుపుతో దిగివచ్చిన యాజమాన్యం

2 లో..

# ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా

- పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం
- ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటీ సీఎం భట్టి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 24 :** హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ చేస్తారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం విరీడియాతో మాట్లాడుతూ...హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

# చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

- నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ అనుమతి లేదు
- స్టే ఉన్నట్లు బుకాయిస్తున్నారు
- ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు
- క్రమబద్ధీకరణ యత్నాలను అడ్డుకున్న అధికారులు
- కూల్చివేతపై స్పందించిన హైడ్రా కమిషనర్

**రంగారెడ్డి బ్యూరో, ప్రజానావ :** మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైడ్రా స్పందించింది. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్‌లోని కట్టడాలను కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌పై ఎలాంటి స్టే లేదని.. హైకోర్టులో స్టే ఇచ్చినట్టుగా చెప్తుంది పూర్తిగా అవాస్తవమన్నారు. ఎఫ్టీఎల్‌లో కట్టడా లు ఉన్నందునే కూల్చివేయడం జరిగింద న్నారు. చెరువుని పూర్తిగా కబ్జా చేసి నిర్మాణాలు చేశారని.. చట్ట ప్రకారమే హైడ్రా వ్యవహరించి కట్టడాలను కూల్చివేసిందని ఆయన వెల్లడిరచా రు. కట్టడాలను క్రమబద్ధీ కరించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించిందని.. ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్‌ను అధికారులు గతంలోనే తిరస్కరించారని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ పైన ఇప్పటికే లోకాయుక్తతో పాటు హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ఎన్ కన్వెన్ష న్‌లో పూర్తిగా అన్ని కట్టడాలను నేలమట్టం చేశామని.. ఎన్ కన్వెన్షన్ ప్రస్తుతం జీరోగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇదెలా ఉండగా.. తమ్మిడికుంట చెరు వు ఖానామెట్ గ్రామం, మాదాపూర్‌లోని ఎఫ్టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తొలగించారని హైడ్రా ఓ ప్రకటనలో పేర్కొంది. తొలగించిన అనేక నిర్మాణాలలో ఎన్ కన్వెన్షన్ కూడా ఒకటని తెలిపింది. 2014లో హెచ్‌ఎండీఏ తమ్మిడికుంట సరస్సు ఎఫ్టీఎల, బఫర్ జోన్‌లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ విడుదల్కెంది. 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమై న పక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్టీఎల్ సర్వే నిర్వహించబడింది. ఎన్ కన్వెన్షన్ పై 2017 నుండి కేసు పెండిరగ్‌లో ఉంది. ఏ కోర్టు నుండి ఎటువంటి స్టే ఉత్తర్వులు లేవని హైడ్రా తెలిపింది. ఎన్ కన్వెన్షన్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్‌ల లో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్ / ప్రాసెస్‌ను స్పష్టంగా తారుమారు చేస్తోందని..వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోందని హైడ్రా పేర్కొంది. ఇప్పటివరకు జీహెచ్‌ఎంసీ ఎన్ కన్వెన్షన్‌కు ఎటువంటి భవన నిర్మాణ అనుమతిని ఇవ్వలేదని స్పష్టం చేసింది హైడ్రా. ఎన్ కన్వెన్షన్ బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద అనధికార నిర్మాణాలను క్రమబద్ధీ కరించడానికి ప్రయత్నించింది, కానీ సంబంధి త అధికారులచే తిరస్కరించారని వెల్లడిరచింది. టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత వివాదాస్పదం అవుతోంది. అది పట్టా భూమి అని, అందుకే నిర్మాణం చేపట్టినట్లు నాగార్జున చెబుతున్నారు. కోర్టులో స్టే ఉన్నా, హైడ్రా అధికారులు చట్టవి రుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేశారని ఆయన ఆరోపించారు. అయితే అక్కడ భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించి నట్లు హైడ్రా స్పష్టం చేసింది. కూల్చివేతపై కీలక ప్రకటన చేసింది. ఎఫ్‌టిఎల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటల భూమిని ఎన్ కన్వెన్షన్ ఓనర్ ఆక్రమించినట్లు హైడ్రా తెలిపింది. ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తమ్మిడికుంట చెరువు, ఎఫ్‌టిఎల్, బంఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాం. ఈ రోజు కూల్చిన నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు జరిపారు అని హైడ్రా స్పష్టం చేసింది. తుమ్మిడికుంట, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై 2014లోనే హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. 2016లో హెచ్‌ఎండీఏ ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2014లో హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేశాక ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. నిబంధనలు ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించమని హైకోర్టు సూచించింది. ఎన్ కన్వెన్షన్ ప్రతినిధుల సమక్షంలోనే ఎఫ్‌టీఎల్ సర్వే చేసి నివేదిక అందించాం. మేమిచ్చిన నివేదికపై ఎన్ కన్వెన్షన్ ప్రతినిధులు మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించారని హైడ్రా పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఎలాంటి స్టే ఇవ్వలేదు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ.. ఎన్ కన్వెన్షన్ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగి స్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒక ఎకరం 12 గుం టలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుం టలను ఎన్ కన్వెన్షన్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఆక్రమణలను రెగ్యులర్ చేయించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది.. కానీ అధికారులు తిరస్కరిం చారు. తమ్మిడికుంట చెరువు ఆక్రమణల వల్ల హైటెక్స్ పరిధిలోని నాలాలు మూసుకుపోయి వరద వస్తుంది. ఆక్రమణల వల్ల తమ్మిడికుంట చెరువు 50 నుంచి 60 శాతం వరకు కూచించుకు పోయిందని హైడ్రా వెల్లడించింది.

# మెట్రో పెయిడ్ పార్కింగ్‌పై వెనకడుగు

**మహాధర్నా పిలుపుతో దిగివచ్చిన యాజమాన్యం**

**హైదరాబాద్, ప్రజానావ :** మెట్రో స్టేషన్ల దగ్గర పెయిడ్ పార్కింగ్ అమలుపై ఇటీవలే మెట్రో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమల్లో ఉన్న ఫ్రీ పార్కింగ్ ను ఎత్తేసి సెప్టెంబర్ 1నుండి పెయిడ్ పార్కింగ్ అమలు చేయనున్నట్లు ప్రకటించింది. మెట్రో అధికారుల నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది. మెట్రోస్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ అమలు చేయడంపై మెట్రో అధికారులు మరోసారి వెనక్కి తగ్గారు. పెయిడ్ పార్కింగ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 25న మహాధర్నాకు పిలుపునిచ్చారు మెట్రో ప్రయాణికులు. ఈ క్రమంలో పెయిడ్ పార్కింగ్ నిర్ణయంపై మెట్రో అధికారులు వెనక్కి తగ్గారు.ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పెయిడ్ పార్కింగ్ అమలును వాయిదా వేస్తున్నట్లు, తదుపరి నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని ఎల్ అండ్ టీ మెట్రో ప్రకటించింది.

# దేశవ్యాప్తంగా సైబర్ దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)



సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం. హైదరాబాద్ నగరంలో ట్రేడిరగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడిరగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడిరగ్ పేరుతో నమ్మించి రూ. 61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మెౕబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడిరచారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాల్కైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ. 1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జుల్కైలో నమోద్కైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ. 10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ. 2కోట్లు కొట్టేశారు.
ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం’ అని తెలిపారు.

# వైద్య రంగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ పాలనలో అద్భుతంగా అభివృద్ధి చేశాం**
**ఎమ్మెల్యే హరీశ్ రావు వెల్లడి**

**హైదరాబాద్, ప్రజానావ :** బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వైద్య రంగం ఉన్నత శిఖరాలకు చేరిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనేక విప్లవాత్మక పథకాలకు, తెలంగాణ రాష్ట్రం శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళిక, పటిష్టమైన చర్యలతో వైద్యరంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిందని హరీశ్‌రావు అన్నారు. కానీ ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో వైద్య, ఆరోగ్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ.. ‘నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు‘ అనే రోజులు పునరావృతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పటల్స్ ఘనతను చాటేలా వార్తలు వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల అధ్వాన్న పరిస్థితుల గురించి రోజూ వార్తలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ‘పడకేసిన ప్రజారోగ్యం, రోగుల మందులు ఎలుకల పాలు, కుర్చీలోనే గర్భిణీ డెలివరీ, ఒకే బెడ్ పై ముగ్గురికి ట్రీట్మెంట్‘ ఇవన్నీ ఈ ఒక్క రోజు పత్రికల్లో వైద్య ఆరోగ్యశాఖపై నిర్వాకంపై వచ్చిన వార్తా కథనాలు అని ప్రస్తావించారు. ప్రజారోగ్య సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తెలిపారు. వానాకాలం వస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఆస్పత్రుల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించకపోవడం పారిశుధ్యాన్ని పట్టించుకోకపోవడం వల్ల మలేరియా, డెంగీ లాంటి సీజనల్ రోగాలు విజృంభిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. ప్లలె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ ఫీవర్లతో ప్రతి ఇద్దరిలో ఒకరు బాధపడుతున్నారని.. ఆస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గడచిన నెలన్నర కాలంలో 5246 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 36? డెంగీ కేసులు అధికంగా నమోదయ్యాయని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు? అని మండిపడ్డారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఏమని సమాధానం చెబుతుందని నిలదీశారు. మీకు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతో మంది కుటుంబాల్లో అంతులేని దుఃఖాన్ని మిగిలించిందని అన్నారు. ఈ మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని స్పష్టం చేశారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మరణించిన వారికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలంటే ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వైద్య ఆరోగ్యశాఖపై అత్యవసర సమీక్ష నిర్వహించాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

**ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం**

**హైదరాబాద్, ప్రజానావ :** ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ. 2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ. 80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ. 200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ. 14. 90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

# రాత్రికిరాత్రే ధనవంతుడు కావాలన్న కోరిక

(మొదటిపేజీ తరువాయి)

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుణక్క నగర్‌లో నివాసం ఉంటున్న శ్రీకాంత్ (29)కి భార్య, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. తన కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలని కలలుగన్నాడు. అందులో భాగంగా.. మూడేళ్ల నుంచి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. మొదట్లో బాగానే లాభాలు ఆర్జించాడు. స్టాక్ మార్కెట్‌లో పట్టు సాధించానని ఫీలయ్యాడు. తండ్రి వద్ద రూ. 2లక్షలు, స్నేహితుడి సోదరుడి వద్ద రూ. 2లక్షలు.. ఇలా తెలిసిన వారి వద్ద రూ. లక్షల్లో అప్పులు చేశాడు. ఇవి కాక.. రుణయాప్‌ల ద్వారా మరికొంత లోన్ తీసుకుని స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాడు. ఆ డబ్బంతా పోయింది. అప్పుల వాళ్ల తాకిడి, లోన్ యాప్ నిర్వాహకుల బెదిరింపులు ఎక్కువయ్యాయి. పరువుగా బతికే కుటుంబం.. అప్పులోళ్లు ఇంటికొచ్చి అడిగితే ఏమైనా ఉందా?. తల్లిదండ్రులకు, భార్య బిడ్డకు ముఖం చూపించగలనా? ఇలా తనలో తానే ఎంతో మథనపడ్డాడు. నీపై కేసు వేస్తా, ఇంటి కొచ్చి గొడవచేస్తాం అని లోన్‌యాప్ నిర్వాహకులు మెడపై కత్తిపెట్టినంత పనిచేశారు. దీంతో పరువుపోతుందని భయపడిన శ్రీకాంత్ ఆత్మహత్యే శరణ్యమని భావించాడు. ఆర్థికంగా ఎదగాలని ఆశపడిన తాను జీవితంలో ఓడిపోయానని, కుటుంబ పరువు తీయడం ఇష్టంలేక చనిపోతున్నానని సెల్ఫీ వీడియో తీసుకుని ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో తాను స్టాక్ మార్కెట్‌లో ఎలా నష్టపోయింది, ఎవవెవరి దగ్గర ఎంత డబ్బులు తీసుకున్నది వీడియోలో వివరించాడు. మీ అప్పు తీర్చే దారిలేక చనిపోతున్నా.. నన్ను క్షమించండి. మా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టొద్దంటూ వేడుకున్న తీరు.. వీడియో చూసిన వారిని కంటతడి పెట్టించింది. శ్రీకాంత్ భార్య ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సంతోష్ తెలిపారు.



# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

**కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా**

**రాయ్‌పుర్, ఆగస్టు 24 :** మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004–14 వ్యవధితో పోలిస్తే 2014–24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోద్కైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.



# మహిళల పట్ల యథాలాపంగా వ్యాఖ్యలు

- ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన
- మహిళా కమిషన్ ముందు హాజరైన కేటీఆర్
- రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు
- రాఖీలు కట్టి పెద్ద మనసు చాటుకున్న మహిళా కమిషన్ సభ్యులు

**ఖైరతాబాద్, ప్రజానావ :** తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు. అంతకుముందు విచారణ సందర్భంగా కేటీఆర్‌కు మహిళా కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటామని అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. హిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళల గురించి వివాదాస్పద కామెంట్స్ చేశారని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి నోటీస్ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ మహిళ కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఆయన క్షమాపణ చెప్పారు. యథాలాపంగా అన్నవే తప్పా మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జువైనల్ హోమ్‌లో బాలికపై అత్యాచారం

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**తిరుపతి, ప్రజానావ :** ఇటీవలే కోల్‌కోతాలో జరిగిన అత్యాచార, హత్య సంఘటన మరువకముందే ఏపీలో మరో దారుణం చోటు చేసుకుంది.. తిరుపతిలోని ఓ జువైనల్ హోంలో 14ఏళ్ళ బాలికపై అత్యాచార ఘటన కలకలం రేపింది. తిరుపతి పరిసర ప్రాంతంలోని జువైనల్ హోమ్ నందు ఓ బాలిక ఉంటోంది. అయితే ఈ బాలిక స్థానికంగా ఉన్న నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కాగా ఈ మధ్యకాలంలో రిషి అనే ఓ యువకుడు బాలిక రాకపోకలను గమనిస్తూ ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే ఈ విషయం గురించి ఎవరికైనా చెబితే తనని హత్య చేస్తానని బెదిరించాడు. దీంతో బాలిక కిక్కురుమనకుండా ఉండిపోయింది. కానీ బాలిక ప్రవర్తనలో మార్పు గమనించిన కొందరు తోటి విద్యార్థులు ఏమైందని బాలికను అడగ్గా అసలు నిజం చెప్పింది. దీంతో విద్యార్థులు జువైనల్ సూపర్నెంట్ నయోమికి తెలియ జేశారు. అయితే నయోమి ఈ విషయం బయటికిపొక్కితే ఉద్యోగానికి ముప్పు వస్తుందని భావించి పై అధికారులకి తెలియకుండా దాచే ప్రయత్నం చేసింది. కానీ జువైనల్ హోమ్ లో వైద్య చికిత్సలు నిర్వహించే డాక్టర్ ద్వారా ఈ విషయం బయటికి తెలియడంతో అధికారులు నయోమి పై మండిపడ్డారు. అలాగే మైనర్ బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టాలని ఆదేశాలు జారీ చేసారు.

# చెరువుల ఆక్రమణలపై గతంలోనే హైకోర్టు తీర్పు

- మళ్లీ నాగార్జునకు స్టే ఎలా ఇస్తారు
- జడ్జీలు దీనిపై పునరాలోచన చేయాలి
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై 2014లోనే ఉత్తర్వులు
- కేటీఆర్ హయాంలో అనేక చెరువులు మాయం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ప్రజానావ :** పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు దుయ్యబట్టారు. ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టాలని హైకోర్టు 2014లోనే ఉత్తర్వులిచ్చిందని, కానీ, పదేళ్ల అధికారంలో ఉన్న భారాస కూలగొట్టలేదని అన్నారు. ఇందుకు దీనిని తొక్కి పెట్టారో కెటిఆర్ చెప్పాలన్నారు. కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేశారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెరువులు ఎక్కడెక్కడ కబ్జా చేశారో పదేళ్ల అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. భారాస, కాంగ్రెస్ నేతలు పరస్పరం తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా బృందం కూల్చివేసిన ఘటన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది. మూడున్నర ఎకరాలు తుమ్మిడి చెరువును కబ్జా చేసి కన్వెన్షన్‌ను నిర్మించారని అధికారులకు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన హైడ్రా నేలమట్టం చేసింది. ఈ క్రమంలో హైకోర్టునుఆశ్రయించడంతో నాగార్జునకు ఊరట లభించింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ రఘునందనరావు స్పందించారు. 'గౌరవ న్యాయ మూర్తులకు విజ్ఞప్తి.. లంచ్ మోషన్ అని.. ఆగం ఆగం కేసులు వినకండి. ఒక్క బిల్డింగ్ కూలిపోతే ఏమవుతుంది.. 2007, 2008లో చెరువుల కాపాడాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. చెరువులో నిర్మాణాలు ఉంటే ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా కూల్చాలని సుప్రీంకోర్టు చెప్పింది. మళ్ళీ జడ్జీలు స్టే ఇచ్చుడు ఏంది..? పిల్లలు నాలల కొట్టుకోపోతే ఏం చేశారు..?. డీ మార్కు చేసిన అనుమతులు లేకుండా కట్టిన నిర్మాణలను కూల్చివేయాలని హైకోర్టు చెప్పింది. ఒక్కసారి హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత మళ్ళీ హైకోర్టు జడ్జిలు చేయబడమేంటి..?. దయచేసి హైకోర్టు జడ్జిలు కూడా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు సహకరించాలని న్యాయస్థానానికి రఘునందనరావు విజ్ఞప్తి చేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు డ్రామాలు రక్తికట్టించేలా మాట్లాడుతున్నారు. 1994కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో మిరాలం చెరువు కబ్జాపై స్పందించారు. 2010 లో ఎఫ్టీఎల్, శిఖంలలో ఎవరు ఏం కట్టినా కూల్చివేయాలని కోర్టు చెప్పింది. 157జీవోను 6 /4 2010లో ప్రభుత్వం తీసుకుని వచ్చింది. 18మందితో లేక్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పుడు మిరాలం ట్యాంక్ పరిస్థితి ఏంటో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. ఎన్ కన్వెన్షన్‌ను 2014లో కూల్చివేయమని హైకోర్టు ఆదేశించింది. అప్పటి నుంచి ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి.. ఎన్ కన్వెన్షన్ వెనుక ఉన్న లాలూచీ ఏంటో కేటీఆర్ చెప్పాలి. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా అధికారులతో కలిపి అధికారుల కమిటీ వేశారు. ముందు కేటీఆర్ జన్వాడా ఫాం హౌస్ కూల్చి వేయండి. కవిత, కేటీఆర్ ఫాం హౌస్‌ను కూల్చేందుకు ఎందుకు భయపడుతున్నారు. హైడ్రా వేసింది మంచి ఉద్దేశ్యంతో అయితే బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కట్టడాలు కూల్చి వేయాలి. కబ్జాలను పాల్పడిన నేతలపై కేసులు పెడితే వారిని ఎందుకు అరెస్టు చేయలేదు. రాజ్ భవన్ రోడ్‌లో నాలాలపై ఆసుపత్రి కట్టారు.. భారీ భవనాలను నిర్మించారు. చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోని కేటీఆర్‌ను మొదటి ముద్దాయిగా అరెస్టు చేయాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని, ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండరాదన్నారు. ఈ విషయంలో చిత్తశుద్దిని చాటాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పూర్తిస్థాయిలో 2లక్షలు మాఫీ చేయాలి

### ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా



**నిజామాబాద్, ప్రజానావ :** ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు రైతాంగం పోరుబాట పట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ మాఫీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. రైతు జేఏసీ నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాగా, మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. బీఆర్ఎస్‌తో పాటు విపక్షాలకు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు విధించారు. ఆర్మూర్ ధర్నాకు భారీగా రైతులు సతరలివచ్చారు. బిఆర్ఎస్ నేతలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రజలకు ఆశలు చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, రైతుబంధు డబ్బులనే రుణమాఫీకి వాడారని, అయినా సంపూర్ణంగా మాఫీ చేయలేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులంతా బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకోవాలని, అందరికీ మాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పుడేమో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతుధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కారుకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. రైతు రుణమాఫీకి ఏడున్నర వేలు కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, అవి కూడా రైతుబంధు డబ్బులేనని తెలిపారు. రుణమాఫీ విషయంలో సీఎం సంపూర్ణంగా చేశామని చెబితే, ఒక మంత్రి ఏడున్నర వేల కోట్లు అయ్యాయని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చాల్సిందే..

- రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలి
- భూమాత పోర్టల్‌పై ప్రజల్లో చర్చ పెట్టాలి
- పూర్తిస్థాయి రుణమాఫీ కోసం 29న ధర్నాలు
- మీడియాతో సీపీఎం నేతలు తమ్మినేని, బీవీ రాఘవులు

**హైదరాబాద్, ప్రజానావ :** ఎక్కడ అక్రమాలు ఉన్నప్పటికీ కూల్చివేయడం మంచి నిర్ణయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. హైడ్రాపై సీపీఎం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో శనివారం మీడియాతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ మాదిరి కాకుండా.. ఆక్రమణలు మొత్తం కూల్చివేయాలని చెప్పారు. ఆక్రమణలు చేస్తున్న వారికి అనుమతించిన అధికారులను కూడా శిక్షించాలని చెప్పుకొచ్చారు. భూమాత పోర్టల్‌పై రైతుల్లో చర్చ పెట్టాలని అన్నారు. రుణమాఫీని పక్కదోవ పట్టించటానికి మంత్రులు, సీఎంలు, మాజీ సీఎంలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రూ.31,000 కోట్లు ఖర్చు అవుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు రూ. 18,000 కోట్లు రుణమాఫీ చేసి పూర్తిగా రుణమాఫీ అయ్యింది అంటే ఎలా? అని ప్రశ్నించారు. రుణమాఫీకి రేషన్ కార్డు అవసరం లేదని రేవంత్ రెడ్డి నోటిమాట చెప్పారని అన్నారు. కానీ రుణమాఫీ కావాలంటే అధికారులు రేషన్ కార్డు అడుగుతున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29తేదీన రెవెన్యూ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తున్నామని తమ్మినేని వీరభద్రం తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం పర్యటనలు ఉంటే తమ సీపీఎం నేతలను ముందస్తు అరెస్ట్ చేశారని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలు ఉంటే కూడా ముందస్తు గా సీపీఎం నేతలను అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ అవలంబించిన విధానాలను కాంగ్రెస్ కొనసాగాస్తుందని ఆరోపించారు. రెండు గ్రామాల్లో రుణమాఫీపై స్టడి చేశామని తెలిపారు. 1100 మందికి 300మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్. బీజేపీని వదిలేసి బీఆర్ఎస్ వెంట పడుతుందని తెలిపారు. దీని వల్ల కాంగ్రెస్ నష్టపోతుందని.. గతంలో కూడా బీఆర్ఎస్ ఇలాగే నష్టపోయిందని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. బీజేపీ మతతత్వ ఆలోచనలను కొనసాగిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు తెలిపారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారని అన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో అభ్యంతరకరమైన మార్పులు తీసుకు రావాలని బీజేపీ చూస్తుందని విమర్శలు చేశారు. వక్ఫ్ బోర్డులో ఇతర మతస్తులను కమిటీలో పెట్టాలని చూస్తున్నారని విమర్శలు చేశారు. మతాల మధ్య విభజన తేవాలని బీజేపీ చూస్తోందని ఆరోపణలు చేశారు. రాబోయే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ కుట్రకు పాల్పడుతోందని విమర్శించారు. ఉత్తరాఖండ్‌లో తీసుకువచ్చిన బిల్లు చాలా ఘోరంగా ఉందని అన్నారు. దేశంలో అగ్రీస్ యాక్ట్ అమలు చేయాలని కేంద్రం చూస్తుందని అన్నారు.

ఈ యాక్ట్‌తో రైతుల డేటా అంత ప్రైవేట్ కంపెనీల పరం అవుతుందని అన్నారు. నల్ల చట్టాలను పరోక్షంగా అమలు చేయాలని బీజేపీ పనిగట్టుకుందని ధ్వజమెత్తారు. భూమాత పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకువస్తుందని ఆరోపించారు. భూ మాతపై రైతులలో చర్చ పెట్టిన తర్వాత అమలు చేయాలని బీవీ రాఘవులు డిమాండ్ చేశారు.



## పుణె సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్

### ప్రమాదం నుంచి బయటపడ్డ ముగ్గురు

**పుణె, ఆగస్టు 24 :** మహారాష్ట్రలో ప్రమాదం చోటుచేసుకుంది. పుణె లోని పౌద్ సమీపంలో ఓ ప్రైవేటు హెలికాప్టర్ కూలిపోయింది. ముంబయి నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో హెలికాప్టర్‌లో నలుగురు ప్రయాణికులున్నట్లు పుణె రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ వెల్లడించారు. అదృష్టవశాత్తూ వీరంతా ప్రాణాలతో బయటపడ్డారు. వీరిలో కెప్టెన్ తీవ్రంగా గాయపడగా ఆయనను ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన హెలికాప్టర్ గ్లోబల్ వెక్ట్రా కంపెనీకి చెందినదిగా తెలిపారు. వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ :** రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

# వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

## • త్వరితగతిన సిద్ధం చేయండి • రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, ప్రజానావ :** వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి తగు మాస్టర్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్‌ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్‌స్టలెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరి చందన, కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్‌స్టలెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద



**నిజామాబాద్, ప్రజానావ :** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి 29వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు 90 టిఎంసిలు ఉండగా శనివారం సాయంత్రం వరకు 1082.3 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఏఈఈ రవి తెలిపారు. ఆయకట్టు పంటల సాగుకు కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు.ప్రాజెక్టు నుండి ప్రధాన కాలువ కాకతీయకు 3000 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 50 క్యూసెక్కులు, మంచినీటి అవసరాలకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1090.60 అడుగులు 78.868 టిఎంసిలుగా ఉందని అన్నారు. ఒకటి జూన్ నుండి ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 52.599 టిఎంసిల నీరు వచ్చి చేరిందని, ఒకటి జూన్ నుండి ఇప్పటి వరకు 9.096 టిఎంసిల నీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.

# నేడు మహారాష్ట్ర, రాజస్థాన్‌లో ప్రధాని మోడీ పర్యటన

**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం మహారాష్ట్ర, రాజస్థాన్‌లో పర్యటిస్తారు. మహారాష్ట్ర లోని జలగావ్‌లో ఆదివారం 11 లక్షల కొత్త 'లక్షపతి దీదీలు' ను సత్కరిస్తారు. మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. 4.3 లక్షల సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు (ఎస్‌హెచ్‌జీలు) కు చెందిన 48 లక్షల సభ్యులకు ప్రయోజనం కలిగించే రూ. 2,500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేస్తారు. అలాగే 2.35 లక్షల ఎస్‌హెచ్‌జీలకు చెందిన 25.8 లక్షల సభ్యులకు లబ్ధి చేకూర్చే రూ. 5000 కోట్ల రుణాలను పంపిణీ చేస్తారు. లక్షపతి దీదీలు పథకం ప్రారంభం నుంచి సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సభ్యురాలు ఏటా రూ.లక్ష వరకు ఆర్జిస్తోంది. ఇప్పటివరకు ఈ ర్యాంకుకు దాదాపు కోటి మంది మహిళలు చేరుకున్నారు. అయితే ఈ సంఖ్యను మూడు కోట్ల వరకు చేర్చడానికి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశిరచుకుంది. ఆదివారం జూబిలీ ఉత్సవాల్లో మోడీ పాల్గొంటారు. జోధ్‌పూర్ లోని హైకోర్టు క్యాంపస్‌లో ఈ వేడుకలు జరుగుతాయి. హైకోర్టు మ్యూజియంను కూడా మోడీ ప్రారంభిస్తారు.

WANTED

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్ /
జిల్లా ఇంచార్జీలు కావలెను



కరీంనగర్, జగిత్యాల,
ఖమ్మం, భద్రాద్రి
కొత్తగూడెం,
జయశంకర్
భూపాలపల్లి,
జనగామ,
మహబూబాబాద్,
సంగారెడ్డి,
సూర్యాపేట,
జోగులాంబ గద్వాల

అనతికాలంలో తెలుగు రాష్ట్రాల్లో సంచలన కథనాలు అందిస్తూ విశేష ప్రజాదరణ పొందిన 'ప్రజానావ' తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు అన్ని జిల్లాల నుంచి స్టాఫ్ రిపోర్టర్/జిల్లా ఇన్‌చార్జీలను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
8185093931, 96766 67020,
72888 25681

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం

త్వరలో 'ప్రజానావ' సంస్థ ఆధ్వర్యంలో జర్నలిజం యందు శిక్షణ తరగతులు నిర్వహించబడును.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న ప్రజానావ తెలుగు దినపత్రికలో పని చేయుటకు జర్నలిస్టులకు ఆహ్వానం.. జర్నలిస్టుగా రాణించాలనే తపన.. వార్తా సేకరణలో నేర్పరితనం ఉన్న వారికి సదావకాశం..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో
ఈ కింది మండలాలకు విలేకరులు కావలెను

1. సిరిసిల్ల ఆర్‌సి ఇన్‌చార్జి
2. సిరిసిల్ల టౌన్/రూరల్
3. వేములవాడ ఆర్‌సి ఇన్‌చార్జి
4. వేములవాడ టౌన్
5. వేములవాడ రూరల్
6. తంగళపల్లి
7. ఎల్లారెడ్డిపేట
8. ముస్తాబాద్
9. వీర్నపల్లి
10. గంభీరావుపేట
11. ఇల్లంతకుంట
12. కోనరావుపేట
13. రుద్రంగి
14. బోయినపల్లి

9676667020, 8688523585

# త్వరలోనే అందుబాటులోకి చర్లపల్లి స్టేషన్

## పూర్తి కావచ్చిన ఆధునీకరణ పనులు

## కేంద్ర రైల్వే శాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడి

**హైదరాబాద్, ప్రజానావ :** చర్లపల్లి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులు 2026 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యమని చెప్పారు. ఇప్పటి వరకు 27శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. చర్లపల్లి స్టేషన్ పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ పరిధిలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. నీటి సదుపాయం కల్పించేందుకు పెద్ద ఎత్తున ట్యాంకులను సైతం సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్త ఫామ్స్, లిఫ్టులు, వైయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలను సైతం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేలకోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారన్న ఆయన.. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ని సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరో వైపు రైళ్లలో జనరల్ బోగీలను పెంచనున్నట్లు తెలిపారు.

# ఉద్దేశపూర్వకంగానే నాపై కేసులు

## • అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టలేదు • ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెడుతోందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తనను, అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత కక్షపూరితంగా వ్యవహరించినా తాను మాత్రం చట్ట ప్రకారమే నడుచుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..' అనురాగ్ యూనివర్సిటీ నిర్మాణానికి చట్ట ప్రకారం అన్నీ అనుమతులు తెచ్చుకున్నా. ఆగస్టు 22, ఇరిగేషన్ ఇంజినీర్ మా విశ్వవిద్యాలయాన్ని పరిశీలించారు. మరుసటి రోజు గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు నాదం చెరువు బఫర్ జోన్‌లో ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారు. పోలీసులు మమ్మల్ని కనీస సమాచారం అడగకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు గత 25ఏళ్లల్లో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టలేదు. గతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి పరిశీలించి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో లేవంటూ ఎన్‌వోసీ ఇచ్చారు. 2018లో అప్పటి మేడ్చల్ కలెక్టర్ జిల్లాస్థాయి కమిటీ వేసి పరిశీలించిన తర్వాతే ఎన్‌వోసీ ఇచ్చారు. ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఎయిర్‌పోర్ట్ అథారిటీలు అన్నీ ఎన్‌వోసీలు ఇచ్చాయి. అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్ అన్ని శాఖల అనుమతులు పరిశీలించిన తర్వాతే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నాపై, నా సంస్థలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. జనగామలో వ్యక్తిగతంగా నాపై నాలుగు కేసులు, హైదరాబాద్ లో రెండు కేసులు పెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అనురాగ్ యూనివర్సిటీపై అన్ని శాఖలతో నిత్యం సోదాలు చేయిస్తున్నారు. ఏమీ దొరక్కపోవడంతో 2017లో అనుమతులు ఇచ్చిన ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చి నాపై మరో కేసు నమోదు చేయించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత వేధించినా చట్ట పరిధిలో న్యాయం కోసం పోరాటం చేస్తా' అని చెప్పారు.

# మహిళా కండక్టర్ నిజాయితీ

## బస్సులో మరచిపోయిన నగదు అందజేత



**సిద్దిపేట, ప్రజానావ :** విధి నిర్వహణలో టీజీఎస్ ఆర్టీసీ బస్ కండక్టర్ దేవమ్మ నిజాయతీ చాటారు. రాజమణి అనే ప్రయాణికురాలు మరిచిపోయిన నగలు, నగదును తిరిగి చేరవేశారు. దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దుబ్బాక బస్ స్టేషన్ నుంచి కామారెడ్డికి బయలుదేరింది. ఆ బస్సులో రాజమణి అనే ప్రయాణికురాలు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.3000 నగదు కలిగిన సంచితో కామారెడ్డి జిల్లా యాడారం గ్రామానికి వెళ్తేందుకు బస్సు ఎక్కారు. గ్రామానికి రాగానే ఆమె బస్సు దిగి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నగలు, నగదు సంచిని మరిచిపోయింది. బస్సులో సంచి కనబడటంతో బీబీపేట స్టేజి వద్ద ఆ సంచిని గమనించిన కండక్టర్ దేవమ్మ.. దాన్ని తెరిచి చూశారు. అందులో బంగారు ఆభరణాలతో పాటు నగదును గుర్తించారు. కండక్టర్ దేవమ్మ నగలు, నగదు ఉన్న సంచిని దుబ్బాక డిపో మేనేజర్ సుఖేందర్‌కు అప్పగించారు. ప్రయాణికురాలి వివరాలను వాకాబు చేసి నగలు, నగదు ఉన్న సంచిని బాధితురాలు రాజమణికి ఆర్టీసీ అధికారులు అందజేశారు. సుమారు రెండున్నర లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను, నగదును అందజేసినందుకు దేవమ్మ , డ్రైవర్లను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

# ఆశల పల్లకిలో పల్లెల్లో ఎన్నికల పోరు...!

- ప్రభుత్వం అన్ని సక్రమంగా జరిపితే జనవరిలో ఎన్నికలు ఉండే అవకాశం
- విధివిధానాలు రూపొందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పల్లెల్లో గ్రూపు సమీకరణాలు, రాజకీయ విశ్లేషణలు, విందులు
- డబ్బులు ఖర్చయినా గెలుస్తామా... లేదా అన్న డైలమాలో వున్న నాయకులు



**హైదరాబాద్, ప్రజానావ :** గత ఆరు నెలలుగా ఊరిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఆశావహులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సర్పంచులు, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికల కోసం గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) బుధవారం షెడ్యూలు విడుదల చేయడంతో గ్రామాల్లో సమీకరణాలు మొదలయ్యాయి.

ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ జిల్లా పంచాయతీ అధికారులకు ఎస్ఈసీ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు వచ్చే నెల 6 నుంచి సవరణ ప్రక్రియ ప్రారంభించి 21న పంచాయతీల్లో వార్డుల వారీగా తుది జాబితా ప్రకటించాలని ఆదేశించింది. అయితే ఈ జాబితా ఏ విధంగా రూపకల్పన చేయాలనే దానిపై ఈ నెల 12న జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ అందించిన విషయం తెలిసిందే.

### 'అసెంబ్లీ' జాబితా ఆధారంగానే..

శాసనసభ ఓటర్ల జాబితా అనుసరించి 2024 ఫిబ్రవరి 20న ప్రచురితమైన జాబితా ఆధారంగానే గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా కొత్త జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. ఓటర్ల ఫొటోలతో కూడిన తుది జాబితా ప్రచురణ అనంతరం వాటిలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. మొత్తం ప్రక్రియను ఎంపీడీవోలు, ఎంపీవోలు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పర్యవేక్షించనున్నారు. కాగా 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది.

### ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్...

వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటరు జాబితా సిద్ధం చేసి జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శన. వచ్చే నెల 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, మండల స్థాయి సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు, సలహాల స్వీకరణతో పాటు ప్రకటించిన ఓటరు జాబితాల అందజేత. వార్డులు, గ్రామాల వారీగా సిద్ధం చేసిన జాబితాలపై సెప్టెంబరు 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ. వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి 19వ తేదీన పరిష్కరించాలి. జిల్లాలోని అన్ని వార్డులు, గ్రామ పంచాయతీల్లో సిద్ధమైన ఓటర్ల తుది జాబితాలను వచ్చే నెల 21న ప్రకటించాలి.

# ఉద్యోగుల సామాజిక భద్రతకు నిర్ణయం

## యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని ఆమోదించిన కేబినేట్




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 24 :** కేంద్ర కేబినెట్ మూడు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. బయో ఈ-3 విధానంతోపాటు విజ్ఞాన్ ధార పథకం, 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. ఉద్యోగుల సామాజిక భద్రత కోసం కేంద్రం యూనిఫైడ్ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. సుమారు 23 లక్షల మంది ఉద్యోగులు లబ్ది పొందుతారన్నారు. దీని కోసం రూ.10,579 కోట్ల వ్యయం అవుతుందన్నారు. పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని చెప్పారు. బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రమంత్రి మండలి సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి మూడు పథకాలకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి వీటిని విజ్ఞాన ధార పథకంలో విలీనం చేసింది. ఈ పథకం కోసం 2021-22 నుంచి 2025-26 వరకు 15వ నాన్స్ కమిషన్ కాలానికి రూ.10,579 కోట్లను కేటాయించారు. ఈ పథకంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో మానవ సామర్థ్యం పెంపు, పరిశోధనలు, అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అభివృద్ధి, విస్తరణపై ప్రత్యేక దృష్టి కేంద్రకరించనున్నారు. అలాగే కేంద్రమంత్రి మండలి కొత్త పెన్షన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకంలో 25 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లబ్దిపొందనున్నారు.

# కార్మిక శాఖలో పేరు నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**కామారెడ్డి, ప్రజానావ :** ప్రతి ఒక్క భవన ఇతర నిర్మాణ కార్మికులు కార్మిక శాఖలో తమ పేరు నమోదు చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశం మందిరంలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమంపై జిల్లా స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ కార్మిక చట్టం ప్రకారం భవనం, ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పుడు వాటి నిర్మాణానికి అయ్యే వ్యయం విలువలో ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా చట్ట ప్రకారంగా ప్రభుత్వ అధికారులు ఎవరైతే పనుల నిర్ణయించేవారు నిర్మాణమునకు అనుమతులు ఇచ్చే అధికారులు ఒక శాతం లేబర్ చెస్ వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని అన్నారు. ఈ విధంగా వసూలు చేసిన సెస్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల యొక్క సంక్షేమం కోసం ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ యందు 110 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తద్వారా వారు అనేక బెనిఫిట్స్ పొందుతారని తెలిపారు. నమోదు అయిన వారు సహజ మరణం పొందితే 1 లక్ష 30 వేల రూపాయల వరకు, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 6 లక్షల 30 వేల రూపాయల వరకు వారి కుటుంబం లబ్ధి పొందవచ్చని, పాక్షికవైకల్యం కలుగుతే 3 నుంచి 5 లక్షల రూపాయల వరకు పొందవచ్చని అన్నారు. కార్మికుని కుమార్తె వివాహం కు 30 వేల రూపాయలు ప్రసూతి సహాయ పథకా లకు 30 వేల రూపాయల వరకు పొందవచ్చని అన్నారు. జిల్లా అధికారులు వారి వారి శాఖలలో నిర్మాణ పనులు జరిగిన ప్పుడు పని ప్రదేశాలను పరిశీలించి కార్మికులకు అవగాహన కల్పించి కార్మిక శాఖలో కార్మికుల నమోదు జరిగేటట్టుగా చూడాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు పని ప్రదేశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కార్మికులను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్మిక కమిషనర్ కోటేశ్వర్లు, సిపిఓ రాజారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, అన్ని ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రి నుంచి రవితేజ డిశ్చార్జ్

మాస్ మహారాజ రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. సాఫీగా సాగిన సర్జరీ అనంతరం విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యాను. తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని, త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు అంటూ రవితేజ రాసుకోచ్చాడు. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. అయితే నొప్పిభరిస్తునే షూటింగ్‌లో పాల్గోన్నాడు రవితేజ. అయితే షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతని అభిమానులు ఆస్పత్రికి తరలివస్తున్నారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని వేడుకుంటున్నారు.






# కల్కి-2 లో ప్రభాస్‌ను మరింత బెస్ట్‌గా చూపిస్తాం

## అర్షద్ వార్సీ వ్యాఖ్యలకు స్పందించిన నాగ్ అశ్విన్

బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. 'కల్కి' సినిమాలో ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన నెటిజన్.. ఈ ఒక్క సీన్ బాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తంతో సమానం అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ.. టాలీవుడ్, బాలీవుడ్ అని విడదీసి మాట్లాడొద్దన్నారు. 'నార్త్-సౌత్, టాలీవుడ్ వెర్సస్ బాలీవుడ్.. ఇలా పోలుస్తూ వెనక్కి వెళ్లొద్దు. మనమందరం ఒక ఇండస్ట్రీకి చెందినవాళ్లమే. అర్షద్ కొంచెం హుందాగా మాట్లాడాల్సింది. అయినా ఫర్వాలేదు. మేము అతడి పిల్లల కోసం 'కల్కి' బుజ్జి బొమ్మలు పంపిస్తాం. కల్కి రెండోభాగం కోసం మరింత కష్టపడి పనిచేస్తాను. అందులో ప్రభాస్‌ను బెస్ట్‌గా చూపిస్తాను అని రాసుకొచ్చారు. ప్రపంచంలో చాలామంది మనల్ని ద్వేషిస్తారు. కానీ, మనం వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్లాలి అని నాగ్‌అశ్విన్ చెప్పారు. ప్రభాస్ కూడా ఇదే మాట అంటుంటారని ఆయన తెలిపారు. మరోవైపు ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం గా మారుతున్నాయి. వీటిని ఖండిస్తూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఈ అంశంపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు బాలీవుడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. అభిప్రాయాల్ని వ్యక్తపరిచే హక్కు అందరికీ ఉన్నప్పటికీ, అర్షద్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్‌ని తక్కువ చేసేలా, వ్యతిరేకతకు కారణమయ్యేలా ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతని కాపాడుకుందాం అంటూ అసోసియేషన్ అధ్యక్షురాలు పూనమ్ ఢిల్లాన్‌కు రాసిన లేఖలో విష్ణు పేర్కొన్నారు.

# సరిపోదా శనివారం 29న విడుదల

నాని కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' .. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరుసగా మూవీ ప్రమోషన్స్ చేస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు నాని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక వీడియోను కూడా వదిలాడు. 'సరిపోదా శనివారం' సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డ్ ఐ/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. అలాగే 2 గంటల 35 నిమిషాలు రన్ టైం అని నాని చెప్పగా.. వెనక నుంచి ఎస్‌జే సూర్య వచ్చి ప్లస్ 15 మినిట్స్ అంటాడు. మొత్తం 2 గంటల 50 నిమిషాలు అంటే సుందరానికి కూడా ఇదే రన్ టైం కదా అంటూ ఎస్‌జే సూర్య అనగా.. అంటే కాదు.. 'సరిపోదా శనివారం' అంటూ నాని అనడం ఇది ఒక యాక్షన్ మూవీ అండ్ లవ్ స్టోరీ అంటూ వీడియోను వదిలారు.



# ఆగ్రా సన్నివేశాలు వైరల్

## సోషల్ మీడియా కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ శర్మ

రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. మా కష్టాన్ని, అంకితభావాన్ని విస్మరించి కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే వైరల్ చేయడం హృదయవిదారకంగా ఉంది. కళాత్మక చిత్రాలను రూపొందించడం ఎంతో పెద్ద సవాలు. వాటి కోసం నిద్ర లేని రాత్రులు గడపాలి. అలాంటి చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రక్తాన్ని చెమటగా మార్చాలి. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.



# హైడ్రా దూకుడు

## హైదరాబాద్‌లో చెరువు శిఖంలో కట్టిన ఎన్ ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

- అది పట్టాభూమి: నటుడు నాగార్జున
- కోర్టుకు వెళతామని ప్రకటన.. ఆక్రమదారుడిని కాదని వెల్లడి

**రంగారెడ్డి బ్యూరో, ప్రజానావ :** హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహ రిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థ లంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవా రుజా మున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభిం చారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమిం చారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. దీంతో పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో తోణ చర్యలు తీసుకున్న హైడ్రా వెంటనే కూల్చివేతలకు ఆదేశం ఇచ్చింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సినీ హీరో నాగార్జున స్పందించారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు చట్టవిరుద్ధంగా చేసిన చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉదయం కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే ఇచ్చిందని తెలియజేశారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని, తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా కూల్చివేశారని మండిపడ్డారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తానే కూల్చివేతను నిర్వహించేవాడినని, తాజా పరిణామాలతో ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో తాము అక్రమాలకు పాల్పడ్డామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నాగార్జున తన బాధను వ్యక్తం చేశారు. మాది పట్టాభూమి అని, ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, ప్రైవేటు స్థలంలోనే భవనం నిర్మించామని చెప్పారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారులు కూల్చివేసిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకున్నారు.

హైడ్రా చట్టవిరుద్ధంగా వ్యవహరించిందంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు. ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది.

## ఎన్ కన్వెన్షన్‌పై పలు ఫిర్యాదులు

- మంత్రి కోమటిరెడ్డికి కూడా అందిన ఫిర్యాదులు
- హైడ్రాకు మంత్రి లేఖ.. నిర్ధారణతో కూల్చివేతలు

**హైదరాబాద్, ప్రజానావ :** ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమమని మంత్రి కోమటిరెడ్డికి పలు ఫిర్యాదులు అందాయి. చెరువు శిఖం ఆక్రమించి కట్టారని ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి వెంకట్ రెడ్డి ఈ నెల 21న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ రాశారు. కన్వెన్షన్ ఆక్రమణల వివరాలతోపాటు ఆధారలు, శాటిలైట్ చిత్రాలను అందించారు. మంత్రి లేఖపై విచారణ జరిపిన హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. అయితే మంత్రి ఫిర్యాదు చేసిన మూడు రోజుల్లోనే నిర్మాణాన్ని కూల్చివేయడం గమనార్హం. కాగా, తుమ్మిడికుంట ఎఫ్‌టీఎల్ మొత్తం విస్తీర్ణం 29.6 ఎకరాలు ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 2014లో 2.39 ఎకరాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు. ఆరేండ్లు గడిచేసరికి అంటే 2020 నాటికి 4.69 ఎకరాల్లో అక్రమ కట్టడాల సంఖ్య 32కు చేరింది. అయితే చెరువు బఫర్‌జోన్ మొత్తం 10 ఎకరాల్లో విస్తరించి ఉన్నది. 2014లో 2.05 ఎకరాల బఫర్‌జోన్‌లో 23 అక్రమ కట్టడాల నిర్మాణం జరుగగా, 2020లో 5.02 ఎకరాల బఫర్‌జోన్‌లో 81 అక్రమకట్టడాలు వెలిశాయి. హైటెక్ సిటీ సమీపంలో ఉన్న తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. తాజాగా హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చివేశారు. కబ్జా చేసిన 3 ఎకరాల 30 గుంటల్లో 2 ఎకరాలు బఫర్ జోన్‌లో ఉంది. మిగిలిన భూమి చెరువు శిఖంలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ కన్వెన్షన్ నిర్మాణం అక్రమమని గత ప్రభుత్వంలోనూ ఫిర్యాదులు అందాయి. అప్పట్లోనే కూల్చివేస్తారని వార్తలు వచ్చాయి. కానీ కొన్ని కారణాలతో అప్పుడు కూల్చివేత జరగలేదు. ఇప్పుడు హైడ్రా రంగంలోకి దిగింది. సినీ హీరో నాగార్జున ఎన్3 రియాల్టీ ఎంటర్‌ప్రైజెస్ కింద ఔ-కన్వెన్షన్ ఏర్పాటు చేశారు. మొత్తం 10 ఎకరాల విస్తీర్ణంలో ఈ నిర్మాణం చేపట్టారు. దాదాపు 2,3 వేల మంది కూర్చునేలా మెయిన్ హాల్, అవుట్‌డోర్ సీటింగ్ నిర్మించారు. ఇందులో సోషల్ ఈవెంట్స్, ప్రీవెడ్డింగ్, వెడ్డింగ్స్ నిర్వహిస్తున్నారు. 2015 ఆగస్ట్ 20 నుంచి ఔ-కన్వెన్షన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి ఎన్ -కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారనే ఆరోపణలు వచ్చాయి.



## ఆక్రమణల కూల్చివేత సబబే

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై మంత్రి జూపల్లి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 24 :** హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా శనివారం కూల్చి వేయడాన్ని మంత్రి జూపల్లి సమర్థించారు. అక్రమ ణలు చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. శనివారం ఉదయం నుంచి ఈ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేసారు. ఎన్ కన్వెన్షన్‌పై గత కొంతకాలంగా పెద్దఎత్తులో ఫిర్యాదులు వస్తుండటంతో చర్యలు చేపట్టారు. అయితే, ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని తెలిపారు. వ్యవస్థలు తమ పని తాము చేస్తాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల తప్పిదాలను భవిష్యత్ తరాలకు ఇవ్వకుండా సరి చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఢిల్లీలో మంత్రి జూపల్లి పర్యటిస్తున్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఈరోజు ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉందని వివరించారు. ఎకో, మెడికల్, టెంపుల్ టూరిజం అనుకూలంగా తెలంగాణ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి కోసం చాలా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. నిధులు కూడా కేటాయించాలని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం టూరిజంలో 9వ స్థానంలో ఉందని అన్నారు. టూరిజంలో ఒకటో ,రెండో స్థానంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# హైడ్రా ఏర్పాటును స్వాగతించాల్సిందే

- జన్వాడ ఫామ్‌హౌజ్ ఇప్పుడు కాదని కేటీఆర్ ఎలా అంటారు
- బతుకమ్మ కుంట ఆక్రమణలపైనా చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ డిమాండ్



**హైదరాబాద్, ప్రజానావ :** జన్వాడ ఫామ్ హౌస్‌పై మాజీ ఎంపీ వి. హనుమంత రావు హాట్ కామెంట్స్ చేశారు. హైడ్రాను ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రామంతపూర్ చెరువు, బతుకమ్మ కుంట చెరువు కూడా ఆక్రమణకు గురయ్యాయని ఆరోపణలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో హనుమంత రావు మీడియాతో మాట్లాడుతూ... వాటిపై కూడా చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను కూలగొట్టాలని అన్నారు. ఆ స్థలంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టివ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్ తనదే అని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారని అన్నారు. ఇప్పుడు తన ఫ్రెండ్ దగ్గర లీజుకు తీసుకు న్న అంటున్నారని చెప్పారు. ఏదైనా సరే అక్రమంగా నిర్మాణం చేపడితే కూల్చివేయాల్సిందేనని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణల కూల్చివేతకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి తీర తామని హనుమంత రావు వెల్లడించారు. ఈ నెల 27న గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీలు కోదండ రాం ,అమీర్ అలీ ఖాన్‌లకు రవీంద్ర భారతిలో సన్మానం చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబమని మహిళ ఫైనాన్స్ చైర్మన్ శోభారాణి ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ సంస్కార హీనుడని విమర్శలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామని చెప్పారు.పదేళ్లలో ధనిక రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తే ఓర్చు కోలేకపోతున్నారని విమర్శించారు. అందుకే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని అన్నారు. దాని పర్యవసానమే ఈరోజు మహిళా కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారని అన్నారు. మహిళలకు గౌవరవం దక్కాలంటే అది కాంగ్రెస్‌లోనే దక్కుతుందని చెప్పారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని శోభారాణి కొనియాడారు.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

### హైకోర్టును ఆశ్రయించిన నటుడు నాగార్జున

**హైదరాబాద్, ప్రజానావ :** టాలీవుడ్ నటుడు నాగార్జుకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గండిపేట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అక్రమ కట్టాలను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలోనే తమ్మిడి చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిని పరిశీలించిన హైడ్రా.. శనివారం ఉదయాన్నే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నేలమట్టం చేసింది. అయితే, ఈ అంశంపై ఎన్ కన్వెన్షన్ సెంటర్ భాగస్వామ్య యజమాని అయిన అక్కినేని నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పట్టా భూమిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని, ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేపట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 200 మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి మరీ కూల్చివేశారన్నారు. 2014లో అప్పటి ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు బిల్డింగ్‌ని కొలుస్తామని హెచ్చరించారని.. ఎఫ్‌టిఎల్‌లో బిల్డింగ్ ఉందని అప్పటి అధికారులు కూల్చేందుకు వచ్చారని గుర్తు చేశారు. అయితే, 2014లోనే హైకోర్టు ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్టే ఆర్డర్ ఇచ్చిందన్నారు. అప్పటికి ఇంకా ఎఫ్‌టిఎల్‌ను నోట్ఫి÷ చేయలేదు కాబట్టి కూల్చే ముందు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.



www.prajanaava.in
హైదరాబాద్
ఆదివారం, ఆగస్టు 25, 2024
ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గబ్బర్ గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్, క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇంటర్నేషనల్, డొమెస్టిక్ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అవుతున్నట్లు తెలిపాడు. టీమ్ ఇండియాకు ఆడిన బెస్ట్ ఓపెనర్లలో ధావన్ ఒకరు. రోహిత్ శర్మ జోడీగా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన ఈ ఢిల్లీ బ్యాటర్, కొన్నాళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు సెలక్ట్ కావట్లేదు. తాజాగా ప్రొఫెషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. 38 ఏళ్ల శిఖర్ ధావన్, 2010లో విశాఖపట్నంలో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేతో ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ఎంట్రీ ఇచ్చాడు. 2022లో బంగ్లాదేశ్‌పై ఆడిన వన్డే, అతడి చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్. గత రెండు సంవత్సరాలుగా ఫామ్ కోల్పోవడం, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ వంటి యంగ్ ఓపెనర్స్ పోటీలోకి వచ్చి సత్తా చాటడంతో ధావన్‌కు అవకాశాలు తగ్గిపోయాయి. 'లెక్కలేనన్ని జ్ఞాపకాలు, కృతజ్ఞతతో నా క్రికెట్ జర్నీ ముగిస్తున్నాను. మీ ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు! జై హింద్!' అని ధావన్ తన సోషల్ మీడియా అకౌంట్స్‌లో పోస్ట్ చేశాడు. 2010 అక్టోబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేసిన ధావన్, భారత్ తరపున 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20లు ఆడాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 24 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలతో మొత్తం 10,867 పరుగులు చేశాడు. ధావన్ రిటైర్మెంట్ న్యూస్‌ను ఆగస్టు 24న ఉదయం ఎక్స్ పోర్టల్‌లో, ఒక వీడియోలో వెల్లడించాడు. "భారత్‌కు ఆడాలన్నది నా ఏకైక కల, అది నిజమైంది. అందుకు నేను చాలా మందికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా కుటుంబం, చిన్ననాటి కోచ్ తారక్ సిన్హా, మదన్ శర్మ దగ్గర క్రికెట్ నేర్చుకున్నాను. భారత క్రికెట్ జట్టు నాకు ఒక ఫ్యామిలీగా మారింది. టీమ్‌లో మంచి పేరు సంపాదించుకున్నాను, అందరి ప్రేమను పొందాను" అని వీడియోలో వివరించాడు. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి కెరీర్‌కు వీడ్కోలు పలకడం తప్పనిసరి అని ధావన్ చెప్పాడు. తన క్రికెట్ జర్నీకి సపోర్ట్ చేసిన బీసీసీఐ, ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్, ఫ్యాన్స్‌ను ధన్యవాదాలు తెలిపాడు. అయితే ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ వెటరన్ బ్యాటర్, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కొనసాగే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. అగ్రెసివ్ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటింగ్‌తో 'గబ్బర్'గా గుర్తింపు తెచ్చుకున్న శిఖర్ ధావన్.. 167 వన్డేల్లో 6793 పరుగులు, 34 టెస్టుల్లో 2315 పరుగులు చేశాడు. 68 టీ20ల్లో 1759 రన్స్ సాధించాడు. వన్డేల్లో 17, టెస్టుల్లో 7 సెంచరీలు చేశాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఇకపోతే శిఖర్ ధావన్ టీమిండియా తరపున 34 టెస్టులలో 2315 రన్స్, 167 వన్డేలలో 6793 రన్స్, 68 టీ20 లలో 1759 రన్స్ సాధించాడు. తాజాగా ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్ గా ఉన్న శిఖర్ ధావన్.. రెండు మ్యాచులు మాత్రమే ఆడాడు. భుజం గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ధావన్ స్థానంలో సామ్ కరన్‌కు కెప్టెన్సీ చేసాడు. గాయం నుంచి కోలుకున్నా ధావన్ ను పక్కన పెట్టింది మేనేజ్మెంట్. 222 ఐపీఎల్ మ్యాచులు ఆడిన ధావన్ 6768 రన్స్ చేశాడు. ధావన్ కెరీర్ లో మొత్తంగా 17 వన్డే సెంచరీలు.., 7 టెస్ట్ సెంచరీలు సాధించాడు. టెస్టుల్లో 190 అత్యధిక స్కోరు. వన్డేలో 143. టీ20 ల్లో ఒక్క సెంచరీ కూడా నమోదు చేయలేదు. ఇక ఐపీఎల్ లో 2 సెంచరీలు చేసాడు. ఇకపోతే అంతర్జాతీయ క్రికెట్?లో 10887 పరుగులు చేయగా.. ఐపీఎల్ లో 6769 పరుగులు చేసాడు.

### ధావన్ పై ఉన్న రికార్డ్స్ చూస్తే..

- 2013లో భారత్ తరపున అత్యధిక పరుగులు.
- 2015 ప్రపంచకప్ లో భారత్ తరపున అత్యధిక పరుగులు.
- 2017లో భారత్ తరపున అత్యధిక పరుగులు.
- 2018 ఆసియా కప్ లో భారత్ కు అత్యధిక పరుగులు
- తొలి టెస్టులో శతకం (187).
- 100వ మ్యాచ్లో శతకం
- వేగవంతమైన 6000 పరుగులు
- ఐపీఎల్లో బ్యాక్-టు-బ్యాక్ సెంచరీలు సాధించిన మొదటి వ్యక్తి.

# రోహిత్ కోసం రూ.50 కోట్లయినా ఇవ్వడానికి ఫ్రాంచైజీలు రెడీ?



**ముంబై:** టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కోసం ఢిల్లీ, లక్నో ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయని సమాచా రం. ఒకవేళ రోహిత్ ముంబైని వదిలేసి వేలంలోకి వస్తే.. రూ.50 కోట్లైన సరే దక్కించుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ఆ రెండు ఫ్రాంచైజీలు రూ. 50 కోట్ల మనీ పర్స్‌ని సేవ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు ఫ్రాంఛైజీలకు ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ ట్రోఫీ దక్కలేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా హిట్‌మ్యాన్‌ను తీసుకోవాలని అనుకున్నట్లు టాక్. ఇకపోతే భారత క్రికెట్ చరిత్రలో విజయవంతమైన కెప్టెన్ల జాబితాలో రోహిత్ శర్మ ఒకడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్ లోనూ అద్భుత ప్రదర్శన వల్ల.. ఆయన కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ అద్భుత ప్రదర్శన చేసి 5 టైటిల్స్‌ను కైవసం చేసుకుంది. ఇదిలావుండగా, గత సీజన్‌లో అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించారు. ఒకవేళ ముంబై ఇప్పుడు రోహిత్‌ను విడుదల చేస్తే.. మెగా వేలంలో కోట్లకు అమ్ముడుపోవచ్చు. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరుగుతోంది. రోహిత్‌కి ముంబై టీంతో చాలా పాత అనుబంధం ఉంది.

డెక్కన్ ఛార్జెస్ తరపున ఆడు తూ.. ఐపీఎల్ కెరీర్ ప్రారంభించాడు. కానీ, అతను మొదటి మూడు సీజన్ల తర్వాత ముంబై ఇండియన్స్‌లో చేరాడు. అతి తక్కువ సమయంలో అతను జట్టుకు కెప్టెన్ అయ్యాడు. 2014లో రోహిత్ రెమ్యూనరేషన్ రూ.12.50 కోట్లు. అది 2018లో రూ.15 కోట్లకు పెరిగింది. దీని తరువాత, రోహిత్ 2022 నుండి 16 కోట్ల రూపాయలు పొంద డం ప్రారంభించాడు. రోహిత్ ఇప్పుడు వేలానికి వస్తే మరింత సంపాదించవచ్చు.

## మరోసారి తండ్రి కానున్న రోహిత్?



**ముంబై:** ప్రస్తుతం టీమిండియా జట్టుకు క్రికెట్ నుండి సుదీర్ఘ విరామం లభించింది. ఈ సమయం లో ప్రతి ఒక్క టీమిండియా క్రికెట్ ఆటగాడు వారి కుటుంబంతో సరదాగా సమయాన్ని గడుపుతున్నారు. ఇకపోతే టి20 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టి20 ఫార్మేట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఇక తాజాగా ముగిసిన శ్రీలంక టూర్లో రోహిత్ శర్మ వన్డేలకు మాత్రమే కెప్టె న్‌గా వ్యవహరించాడు. తర్వాత బంగ్లాదేశ్ సిరీస్ లో అతడు ఆడనున్నాడు. ప్రస్తుతం లాంగ్ బ్రేక్ దొరకడంతో ఆయన వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్నాడు. ఇదే క్రమంలో తాజాగా రోహిత్ శర్మ తన భార్య రితికతో కలిసి క్రికెటర్ రేటింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రస్తుతం ఈవెంట్ సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఈ ఈవెంట్ లో రోహిత్ శర్మ భార్య రితికను చూసిన సోషల్ మీడియా వినియోగదారులు.. రితిక మళ్లీ కడుపుతో ఉన్నట్లు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె చిన్నపాటి బేబీ బంప్ తో ఉన్నట్లు ఈ వీడియోలో కనబడుతుంది. అయితే ఈ విషయం రోహిత్ శర్మ నేరుగా స్పందిస్తే తప్ప.. అది నిజమా..? అబద్ధమా..? అన్న విషయం తెలుస్తుంది. ఇక ఈ వీడియో చూసిన సోషల్ మీడియా వినియోగదారులు.. అతి త్వరలోనే రోహిత్ జోడి జూనియర్ హిట్ మ్యాన్ కు జన్మ ఇవ్వబోతున్నట్లు కామెంట్ చేస్తున్నారు. రోహిత్ 2015లో రితిక ను వివాహం చేసుకోగా.. 2022 లో కూతురు సమైరా పుట్టింది.

# పాకిస్థాన్ ఓవర్ కాన్ఫిడెన్స్‌పై దెబ్బకొట్టిన బంగ్లా బ్యాటర్లు




**రావల్పిండి:** రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు పాకిస్థాన్‌కు వెళ్లిన బంగ్లాదేశ్ జట్టు.. అసాధారణ ఆటతో పాక్ జట్టుకు గట్టి కౌంటర్ ఇస్తోంది. ముఖ్యంగా పాకిస్థాన్ ఓవర్ కాన్ఫిడెన్స్‌పై బంగ్లా బ్యాటర్లు కొట్టిన దెబ్బ సూపర్ అనే చెప్పాలి. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా.. రావాల్పిండి వేదికగా తొలి టెస్ట్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసింది. ఆరంభంలో 16 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయినా.. తర్వాత కోలుకొని భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షఫీఖ్, కెప్టెన్ షాన్ మసూద్, మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ దారుణంగా విఫలం అయ్యారు. ఆ తర్వాత సౌద్ షకీల్‌తో కలిసి యువ ఓపెనర్ సైమ్ అయ్యూబ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత అయ్యూబ్ అవుట్ అయ్యాడు. ఇక ఇక్కడి నుంచి సౌద్ షకీల్-మొహమ్మద్ రిజ్వాన్ జోడి బంగ్లాదేశ్‌పై పూర్తి ఆధిప త్యం చెలాయించింది. ఇద్దరు సెంచరీలతో చెలరేగారు. సౌద్ షకీల్ 141 పరుగులు చేసి అవుట్ అయినా.. రిజ్వాన్ మాత్రం డబుల్ సెంచరీ దిశగా దూసుకెళ్లాడు. మొత్తం 113 ఓవర్ల తర్వాత 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసిన తర్వాత.. ఆ స్కోర్ బంగ్లాదేశ్‌ను రెండు సార్లు ఆలౌట్ చేయడానికి సరిపోతుందని.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పాకిస్థాన్ కెప్టెన్ షాన్ మసూద్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశారు. పాపం. రిజ్వాన్ 171 పరుగులు చేసి డబుల్ సెంచరీకి మరో 29 పరుగుల దూరంలోనే ఉన్నాడు. అయినా.. కూడా పాక్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తమకు 448 పరుగులు సరిపోతాయనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కనీసం 500 స్కోర్ కూడా లేకుండా ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన పాకిస్థాన్‌కు షాకిస్తూ.. బంగ్లాదేశ్ జట్టు.. 448 పరుగుల స్కోర్‌ను దాటేస్తూ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. బంగ్లా సీనియర్ బ్యాటర్ ముస్తఫికుర్ రహీమ్ 148 పరుగులతో బ్యాటింగ్ చేస్తూ.. పాక్ పొగరు అణుస్తున్నాడు. అతని పాటు మెహదీ హసన్ మిరాజ్ 42 రన్స్‌తో ఆడుతున్నాడు. అలాగే ఓపెనర్ ఇస్లామ్ 93 పరుగులతో రాణించాడు. మొమినుల్ 50. లిట్టన్ దాస్ 56 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఇలా బంగ్లా బ్యాటర్లు రాణించడంతో.. ఆట నాలుగో రోజు 6 వికెట్ల నష్టానికి బంగ్లాదేశ్ 460కి పైగా పరుగులు చేసి భారీ స్కోర్ దిశగా వెళ్తుంది. 448 పరుగులు చేయకుండా బంగ్లాదేశ్‌ను రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్ గెలుద్దాం అనుకున్న పాకిస్థాన్‌కు ఇది చెప్పుపెట్టు లాంటి మ్యాచ్ అనొచ్చు.




# వేలంలో రూ.40 లక్షలు పలికిన విరాట్ కోహ్లీ జెర్సీ

**న్యూఢిల్లీ:** క్రికెట్ ఫర్ చారిటీ ' వేలాన్ని తాజాగా భారత క్రికెటర్ కేఎల్ రాహుల్, అతని భార్య అతియా శెట్టి నిర్వహించారు. వేలం ఉద్దేశం నిరుపేద పిల్లలకు విద్యను అందించడానికి కృషి చేస్తున్న ఓ సంస్థకు సహాయం చేయడమే. ఈ వేలంలో టీ మిండియా తరఫునుండి చాలామంది క్రికెటర్లు వారి వ్యక్తిగత వస్తువులను వేలానికి అందించారు. ఇందులో విరాట్ కోహ్లీ ధరించిన జెర్సీ, ఆయన బ్యాటింగ్ సమయంలో వాడిన బ్యాటింగ్ గ్లోవ్స్ ఇంకా, రోహిత్ శర్మ బ్యాట్, మహేందర్ సింగ్ బ్యాట్, రాహుల్ ద్రావిడ్ బ్యాట్ ఇలా అనేక వస్తువులకు వేలంపాట నిర్వహించారు. ఇక ఈ వేలంలో ఏ వస్తువు ఎందుకు అమ్ముడుపోయిందో ఓసారి చూస్తే.. ఈ వేలంలో అత్యధికంగా ధరించిన జెర్సీ ఏకంగా 40 లక్షల రూపాయ లకు అమ్ముడుపోయింది. ఆ తర్వాత కోహ్లీ బ్యాటింగ్ సమయంలో వినియోగించిన గ్లోవ్స్ 28 లక్షలు పలికాయి. ఇక ఆ తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్ ను క్రికెట్ ఫర్ చారిటీ వేలంలో 24 లక్షల రూపాయలు పలికిం ది. మహేంద్ర సింగ్ ధోని బ్యాట్ కు 13 లక్షల రూపాయలు, టీమిండియా మాజీ ఆటగాడు కోచ్ రాహుల్ ద్రావిడ్ బ్యాట్ కు 11 లక్షల రూపాయలు, అలాగే కేఎల్ రాహుల్ ధరించిన జెర్సీ కి 11 లక్షల రూపాయలు వచ్చాయి. కేఎల్ రాహుల్ అతడి భార్య అతియా శెట్టి మొదలుపెట్టిన ఈ ప్రచారంలో టీమిండియా ఆటగాళ్లు రిషబ్ పంత్, సంజు శాంసన్, జస్ప్రిత్ బూమ్రాలు కూడా భాగస్వాములు అయ్యారు. వీరితోపాటు అంతర్జాతీయ ఆటగాళ్లు నికోలస్ పురన్, జోష్ బట్లర్, క్వింటన్ డికాక్ లాంటి ఆటగాళ్లు సహకారం కూడా ఈ ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఇకపోతే., ఈ చారిటీ వేళల్లో మొత్తంగా రూ. 1.93 కోట్ల రూపాయల మొత్తం నిధులు సమకూరినట్లు సమాచారం.

# సౌతాఫ్రికాను చిత్తు చేసిన వెస్టిండీస్



**ట్రినిడాడ్ :** దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. ట్రినిడాడ్ వేదికగా జరిగిన తొలి టీ20లో సౌతాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విండీస్ ఛేదించింది. లక్ష్య చేధనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్‌నాజ్(40), షాయ్ హోప్(51) పరుగులతో అద్భుత ఆరంభాన్ని అందిచారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్.. 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్ట్‌మన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రోటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(76) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. ఆఖరిలో పట్రిక్ కుర్గర్(44) పర్వాలేదన్పించాడు. విండీస్ బౌలర్లలో ఫోర్డే 3 వికెట్లు పడగొట్టగా.. జోషఫ్ రెండు, అకిల్ హొస్సేన్ తలా వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆగస్టు 25న ట్రినిడాడ్ వేదికగానే జరగనుంది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657